శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి భేటీ...



**నెల్లూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త విద్య** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డితో తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో పలు విషయాలపైమాట్లాడారు. ఇటీవల జరిగిన నెల్లూరు డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వ్యవహరించిన తీరును, విప్ ఉల్లంఘించిన కార్పొరేటర్లపై అనర్హత వేటు వేయించేందుకు.. జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి చేసిన కృషిని జగన్మోహన్‌రెడ్డి అభినందించారు.. స్థానిక సమస్యలతో పాటు విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యలపై మరింతదృష్టి పెట్టాలనితెలియచేశారు..అనంతరం జిల్లా యు వజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున పనితీరు గురించి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలియచేసారువివరాలు తెలుసుకొనినాగార్జునను జగన్‌మోహన్ రెడ్డిఅభినందించారు.కష్టపడి పని చేసే వారికి పార్టీ అండగా ఉంటుందని తెలియచేసారు

## ఏటి పండగలో వివాదం..హత్యకు దారి తీసింది

### - మూడు రోజుల్లోనే కేసు ఛేదించిన నవాబుపేట పోలీసులు



**నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఏటి పండుగలో గాలిపటాలు ఎగరేసే క్రమంలో ఏర్పడిన వివాదం హత్యకు దారి తీసింది. ఈనెల 8వ తేదీ స్థానిక సెట్టిగుంట రోడ్డు ప్రాంతంలో కోడూరు కళ్యాణ్ (25)ను హత్య చేసిన నిందితులను నవాబుపేట పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర డిఎస్పి సింధు ప్రియా వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు సంక్రాంతి పండగ తర్వాత పెన్నా నదిలో జరిగే ఏటి పండుగలో గాలిపటాలు ఎగరేసే క్రమంలో మృతుడికి, హత్య కేసులో ప్రధాన నిందితుడైన ధోనిపర్తి అజయ్ కుమార్‌కు వివాదం ఏర్పడింది. ఈ వివాదం సమయంలో అజయ్ కుమార్‌ను చంపేస్తానంటూ మృతుడు కళ్యాణ్ హెచ్చరించాడు. అప్పటికే పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న కళ్యాణ్ ఎలాగైనా తనను చంపేస్తాడని భావించిన అజయ్ కుమార్ తానే ముందుగా కళ్యాణ్‌ను చంపేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకు తోడుగా తన స్నేహితులైన మన్సూర్ నగర్ చెందిన మురుగన్ అజిత్, భగత్ సింగ్ కాలనీకి చెందిన తచ్చుంగౌడ్ శివ కుమార్, నవాబుపేటకు చెందిన ఏ ఉదయ్ కిరణ్, కురిచేర్లపాడుకు చెందిన సురేంద్ర, స్టోన్ హౌస్ పేటకు చెందిన కురుగుంట్ల పవన్ కుమార్, వుడ్ హౌస్ సంఘానికి చెందిన కొట్టే రమేష్ సార్ నగర్‌కు చెందిన ఘనపు మనోజ్ కుమార్‌లతో కలిసి పథకం రచించాడు. అందులో భాగంగా ముగ్గురు నిందితులు మూడు రోజులపాటు సెట్టిగుంట రోడ్డు చుట్టుపక్కల ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించారు. ఈనెల 8వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో మృతుడు కళ్యాణ్ తన స్నేహితులతో కలిసి చేపల మార్కెట్ ప్రాంతంలో మద్యం సేవిస్తున్న విషయాన్ని తెలుసుకున్నారు. ముద్దాయిలందరూ అక్కడ చేరుకుని మృతుడు కళ్యాణ్ పై విచక్షణ రహితంగా కత్తులతో దాడి చేసి చంపేశారు. మృతుడి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నవాబుపేట సీఐ షేక్ అన్వర్ భాష సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితులను గుర్తించారు. అనంతరం ప్రత్యేక బృందాలతో కలిసి గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. ముద్దాయిలపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు. ఈ కేసు చేదనలో ప్రతిభ కనబరిచిన సీఐ షేక్ అన్వర్ భాష, ఎస్సైలు రహమాన్, శివయ్యలను డిఎస్పి అభినందించారు.

## శ్రీలక్ష్మి నరసింహస్వామి కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త** కావలి పట్టణ పెద్దచెరువువద్ద వేంచేసిఉన్న కూచి చిన్నమాలకొండక్షేత్రం లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమహోత్సవంలో బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయకమిటి నిర్వాహకులు, భక్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. కళ్యాణమహోత్సవాన్ని ఎమ్మెల్యే తిలకించారు. భక్తులను ఆయన పలకరించారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ప్రాంగణంలో తొండపు సుబ్బరామయ్యనాయుడు జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన శాశ్విత మంచినీటి పథకాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే చేతులమీదుగా భక్తులకు మంచినీరు పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపినేతలు కండ్లగుంట మధుబాబునాయుడు, గంగినేని వెంకటేశ్వర్లు, దామా మాల్యాద్రి, తిరివీధి ప్రసాద్, జనిగర్ల మహేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్‌లోని ప్రమోటర్ల అకౌంట్స్ సీజ్

### ప్రమోటర్లను విచారిస్తున్న పోలీసు అధికారులు



**కావలి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరు మర్రిచెట్టుసంఘం గిరిజనకాలనీలో వెలసిన షేర్‌ట్రేడింగ్ భారీ మనీస్కామ్‌లోని ప్రమోటర్లను పోలీసు అధికారులు బుధ వా రం విచారిస్తున్నారు. ఈ కంపెనీలో దా దాపు 17 మంది ప్రమోటర్లు ఉన్నారని, వారిలో ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెండ్ అవడంతో మిగిలిన 15 మంది ప్రమోటర్లను పోలీసులు పిలిపించి విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ 15 మంది ప్రమోటర్లకు సంబంధించిన అకౌంట్లను సీజ్ చేశారని ప్రచారం సాగుతుంది. ఈ షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్ నిర్వాహకుడు ఎస్‌కె.మహబూబ్ సుభాని ఇంకా పోలీసుల అదుపులోనే ఉన్నట్లు తెలుస్తుంది. అయితే, వీరి అకౌంట్లలో పెద్దగా డబ్బులులేనట్లుగా కూడా తెలుస్తుంది. దాదాపు వందకోట్లు పైచిలుకు జరిగిన ఈ స్కామ్‌లో పెట్టుబడులుపెట్టిన బాధితులందరూ లబోదిబోమంటున్నారు. అయితే, పోలీసులు, పోలీసు అధికారులు ఎక్కువమంది ఈ షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్‌లో అత్యాశకుపోయి భారీగా పెట్టుబడులు పెట్టడంతో ప్రజలుకూడా పరుగులుతీసి పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తుంది. రక్షించాల్సిన రక్షకభటులే భారీస్థాయిలో పెట్టుబడులు పెట్టడంతో తెలుసుకున్న ఎంతోమంది వ్యాపారస్తులు, మద్యతరగతి ప్రజలు అప్పులుతెచ్చి ఈ షేర్‌ట్రేడింగ్‌లో పెట్టి మోసపోయారని భారీగా ప్రచారం సాగుతుంది. మోసపోయినవారికి ఏమేరకు ఈ అధికారులు డబ్బులు చెల్లిస్తారో వేచిచూడాల్సి ఉంది.

## కండలేరులో 53.602 టీయంసీల నిటిమట్టం



కండలేరుడ్యాం(రాపూరు), ఫిబ్రవరి12 ప్రభాతవార్త మండలంలోని కండలేరు జలాశయంలో బుదవారం ఉదయానికి53.602 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జలాశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 795 క్యూసెక్కులు, 1వ బ్రాంచి కెనాల్ నుండి 70 క్యూసెక్కులు, లో లెవల్ స్లూయిస్ ద్వారా 70 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 170 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1035 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

### - అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ







**కందుకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 15వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆర్డీఓ ఆఫీసులో కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం టిఆర్ఆర్ కాలేజీలోని హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటులో భాగంగా పట్టణంలోని టిట్కో ఇళ్ల సముదాయ ప్రాంతాన్ని, వాసవి నగర్ ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటులో భాగంగా పట్టణంలోని టిడ్కో ఇళ్ల సముదాయ ప్రాంతాన్ని, వాసవి నగర్ ప్రాంతాలను పరిశీలించారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏఎంసీ ఆవరణంలో కలెక్టర్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎస్పీ కృష్ణకాంత్, కమీషనర్ అండ్ డైరక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ సూర్యతేజ, మున్సిపల్ రీజనల్ డైరక్టర్, అధికారులు సభా వేదిక, పార్కింగ్ స్థలం, పోలీసు భద్రత పలు అం శాలపై అధికారులకు సూచనలు చేశారు. దూబగుం ట వద్ద గల వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమీషనర్ కే.అనూష, డీఎస్పీ బాలసుబ్రహ్మ ణ్యం, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులునార్నె రోశ య్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పచ్చ మీడియా అబద్ధపు కధనాల తో వ్యక్తిత్వ హననం...



**నెల్లూరురూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార.** పచ్చమీడియా ప్రచారం చేస్తున్న అబధపు కాదనాలతో వ్యక్తిత్వ హననం జరుగుతుందని మాజీమంత్రి వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు... బుధవారం అయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భగా అయన మాట్లాడుతూ 2016లో సోమిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో రామదాసు కండ్రికలోని భూములను పేదల దగ్గర నుండి తక్కువకు కొనుగోలు చేసి, ప్రభుత్వం నుండి నష్ట పరిహారాన్ని కాజేయడానికి ప్రయత్నిచరన్నారు..!!!రైతుల నుండి ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకొని ప్రభుత్వం నుంచి వచ్చిన నష్టపరిహారాన్ని సోమిరెడ్డి జేబులో వేసుకున్నారని ఆరోపించారు. 2016లో రామదాసు కండ్రిక భూములలో జరిగిన అవినీతి కార్యక్రమం నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని విషయాలలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సిబిఐ ద్వారా చంద్రబాబు విచారణ జరిపించగలడా అని ప్రశ్నించారు.. టిడిపికి మద్దతుగా ఉన్న పత్రికల్లోనే సోమిరెడ్డి అక్రమాల గురించి ఆనాడూ కధనాలు పుంకాలు పుంకాలుగా వచ్చాయని సోమిరెడ్డి తనను రాజకీయంగా ఎదుర్కోలేక నాపై, నా కుటుంబసభ్యులపై ఆరోపణలు చేస్తూ, అసత్య ప్రచారాలు చేస్తునరన్నారు.. తనపై సోమిరెడ్డి 17 విజిలెన్స్ ఎంక్వరీలు వేయించాడు..ఏ ఒక్కటి రుజువు చేయలేక, తప్పుడు కేసులు పెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాదన్నారు సోమిరెడ్డి లాంటి అవినీతిపరుడు పెట్టించే కేసులకు భయపడేది లేదానారు..టీడీపీ హయాంలోనే రామదాసుకండ్రిక భూముల్లో అవినీతి జరిగింది.. దాని మీద విచారణ జరిపే దమ్ము చంద్రబాబుకి కూడా లేదన్నారు.చిన్న పరిశ్రమల నుండి పెద్ద తరహా పరిశ్రమల వరకు సోమిరెడ్డికి కమీషన్లు ఇస్తే తప్ప, సర్వేపల్లిలో పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం లేదన్నారు..

## వైసిపి అధికారప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డిని కలిసిన బుచ్చి నేతలు



బుచ్చి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త కోవూరు నియోజకవర్గం వైఎస్‌ఆర్‌సిపి రైతు విభాగం అద్యక్షులుగా నియమితులైన పిడుగు మధు మరియు కోవూరు నియోజకర్గం వైఎస్‌ఆర్‌సిపి మహిళా విభాగం అద్యక్షురాలుగా నియమితులైన మోర్ల జయంతి, బుచ్చి నగర పాలక పంచాయితీ వైసిపి అద్యక్షులుగా ఎంపికైన షేక్ షాహుల్ బుధవారం వైసిపి అధికారప్రతినిది నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, డాక్టర్ అల్లాబక్షు, కౌన్సిలర్ కంతా అనంతమ్మ, బిట్రగుంట ప్రమీలమ్మ, కందుకూరు యానాదిరెడ్డి, మండల అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, టౌన్ అద్యక్షులు షేక్ షాహుల్, మోర్ల భరత్ ,కంతా రాయుడు తదితరులున్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన నారాయణ విద్యార్థులు



**నెల్లూరు, ఫిబ్రవరి11 ప్రభాతవార్త-విద్య** జెఈఈ మెయిన్స్ జనవరి 2025 సెషన్స్ పర్సెంటైల్‌లో నారాయణ ఐఐటి అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో 5 మంది నూటికి నూరుశాతం సాధించి సత్తా చాటారు. నారాయణ ఐఐటి అకాడమీ నుండి కె.పూర వ్రజ్ మ్యాథ్స్ 100కి నూరు మార్కులు, 99.98 పర్సంటైల్స్ సాదించారు. అలాగే యం.మధుకిరణ్‌రెడ్డి 99.93, బి.భానురుషిక్ 99.92, ఎం.అఖిలేష్ 99.91, ఎం.హేమంత్‌సాయి 99.84, సిహెచ్.నరసింహతేజ 99.76, కే.అశ్రిత 99.71తో ఉత్తమ పర్సంటైల్స్ సాధించారు.అలాగే జి.సంతోష్ 99.7,యశ్వంత్‌బాబి99.70లు ఉత్తమ పర్సంటైల్స్ సాధించి సత్తా చాటారు.ఈ సందర్భంగా నగరంలోని స్దానిక నారాయణ విద్యాసంస్దల ప్రదాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్యాసంస్దల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతు తమ విద్యార్దులు జాతీయస్దాయిలో ఉత్తమ ఫలితాలు సాధించటం గర్వకారణమన్నారు. 99కు పైగా 35మంది, 98కిపైగా 62మంది, 97కుపైగా 87మంది , 98కి పైగా 62మంది, 90కిపైగా 232మంది, సాధించి ప్రతిభ చూపారన్నారు.నారాయణ విద్యాసంస్దల పటిష్టమైన మెక్రో షెడ్యూల్, బొధనా పద్దతుల ద్వారా ఇంతటి విజయాలు సాధించటం జరిగందన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్దులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో డీన్స్, కోర్‌డీన్స్,ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## జెయియి ఫలితాల్లో కృష్ణచైతన్య విద్యార్ధుల ప్రభంజనం



**నెల్లూరు, ఫిబ్రవరి12 ప్రభాతవార్త-విద్య** ఎన్‌టిఏ విడుదల చేసిన జెఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో నగరంలోని స్దానిక కృష్ణచైతన్య కళాశాల ఐన్‌స్టీన్ క్యాంపస్ విద్యార్దులు ఉత్తమ పర్సంటైల్స్ సాధించి జాతీయస్దాయిలో ర్యాంకులు కైవశం చేసుకున్నారు. పి.నిర్మల్ తేజ 98.83 పర్సంటైల్, ఎండి.అస్‌జోల్‌సైఫ 97.95, కె.అభినవ్‌రెడ్డి 97.70, పి.సాయి కేతన 96.76, కె.మౌనిక 96.44 పర్సంటైల్ సాధించి సత్తా చాటారు. ఈ సందర్బంగా స్ధానిక కళాశాలలో విద్యార్దులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విదా ్యసంస ్దల చైర్మన్ ఆర్.వి కృష్ణారెడ్డి, డైరెక్టర్ పి.రాణా ప్రమోద్‌రెడ్డిలు ర్యాంకులు సాధించిన వారికి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు.ఈ సందర్బంగా వారుమాట్లాడుతు తమ ఒకే క్యాంపస్ నుండి 95కు పైగా పర్సంటైల్స్‌ను 11మంది, 90కి పైగా 21మంది సాధించారని తెలిపారు. మ్యాథ్స్‌లో 99.38, ఫిజిక్స్‌లో 99.23, కెమిస్ట్రీలో 99.32ను సాధించటం జరిగిందన్నారు. ఐఐటి జెఈఈ కి 40మందికి పైగా విద్యార్దులు అర్హత సాధించటం గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించేలా చర్యలు తీసుకోనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డీన్ రామాంజనేయులు రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, రమేష్, ప్రిన్సిపాల్, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి జంగిల్ క్లియరెన్స్ కోసం ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్యతేజ వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 41 వ డివిజన్ పరమేశ్వరి నగర్, రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల యజమానుల వివరాలను సంబంధిత సబ్ రిజిస్ట్రర్ వారి కార్యాలయం నుంచి సేకరించాలని, స్థలాల యజమానుల ద్వారానే జంగల్ క్లియరెన్స్ చేయించి వేకంట్ ల్యాండ్ టాక్స్ విధించి వసూలు చేయాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు.గతం నుంచి ఫ్లోర్ పాయింట్లుగా వాడుతున్న ప్రదేశాలను గుర్తించి నగరపాలక సంస్థ హెచ్చరిక బోర్డులను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని హెల్త్ ఆఫీసర్, వారి సిబ్బందిని ఆదేశించారు. అన్ని డ్రైనేజీ కాలువలలో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు నిరంతరం జరిగేలా పర్యవేక్షించాలని శానిటేషన్ అధికారులను కమిషనర్‌ఆదేశించారు. వీధి దీపాల సమస్య లేకుండా ప్రతి విద్యుత్ స్తంభానికి లైట్లుఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ఎక్కువ వెలుగులు ఇచ్చే హై మాక్స్ లైట్లు అమర్చాలని,అలాగే నీటి సరఫరా వాల్వుల (స్కవర్) గుంటల వద్ద పరి శుభ్రము గా వుండేలా వెంటనే చర్యలు తీసుకోవా లని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగము వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, నెల్లూరు నగరపాలక సంస్థ యస్.ఈ. రామ్మోహన్ రావు,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ రెవెన్యూఅధికారి ఇనాయతుల్లా,వెటర్నరీవైద్యులు డాక్టర్ మదన్ మోహన్, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ విభాగాల అధి కారులు, సచివాలయాలకార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాకాణి అక్రమాలను బయటకు తీస్తాం



**మనుబోలు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు మీడియా సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాజీ మంత్రి మాజీ సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కాకాణి గోవర్దన్ వర్దన్‌రెడ్డి భూదందద్వారా కోట్లు విలువ చేసే భూములను సూట్ కేస్ కంపెనీలకు అప్ప చెప్పి తన అల్లుడ్ని సీఇవో చేశారని,రెండు సార్లు సర్వేపల్లి నియోజకర్గ ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పేదల నోటి దగ్గర అన్నం తీసిన వారు ఎవ్వరైన రాజకీయ భవిష్యత్తు లేకుండా పోతారని అన్నారు.కూటమి ప్రభుత్వం ఎవ్వరిని వదలిపెట్టదు అని చెప్పారు. గత ఐదేళ్ళలో ఎవ్వరైతే అవినీతి అక్రమాలకు పాలుపడ్డారో వాటన్నంటిని బయటపెట్టి వారిపై ఉక్కు పాదం మోపి అధపాతాళానికి తొక్కేయడానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న శాఖలలో ఏ శాఖలోనైనా సరే వైసిపి నాయకులు చేసిన అవినీతి అక్రమాలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమినేని వాణి భవాని నాయుడు, మనుబోలు మండల మహిళా నాయకురాలు కంటే లక్ష్మి చందూరి శ్రీహరి జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## తన తోటి విద్యార్థులపై దాడి చేసిన మరో విద్యార్థి



**ఉదయగిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బెంచీలో కూర్చునే దగ్గర వారి మధ్య వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ జరుగుతున్నందున రూములు సిద్దపరిచే పనులలో టీచర్స్ అందరూ విద్యార్థులు ఉన్నారని మేము రూములు పరిశీలిస్తుండగా ఇలా జరిగిందని అసలు గొడవ ఎందుకు వచ్చిందో పూర్తిగా మేము తెలుసుకునే సరికి విద్యార్థికి తీవ్ర గాయమై రక్తం వేగంగా వస్తున్నందున హుటాహుటీన ఆసుపత్రికి తరలించడం జరిగిందని తదుపరి విచారించగా అసలు విద్యార్థుల మధ్యలో ఎందుకు గొడవ వచ్చిందో అని తోటి విద్యార్థులను అడగగా విద్యార్థుల మధ్యలో గొడవకు కారణం వాళ్లు కూర్చునే స్కూల్ బెంచీ దగ్గర జరిగిన వివాదంలో ఇద్దరు గొడవ పడడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో మహమ్మద్ సిరాజుద్దిన్ అనే విద్యార్థి తాను తెచ్చుకున్న బ్యాగ్‌లో ఉన్న బ్లేడ్ తీసుకొని తన సహచర విద్యార్థి షేక్ మజువల్‌పై దాడి చేశాడు. అడ్డుకొని పోయిన మరో విద్యార్థిపై కూడా దాడి చేయడం జరిగింది. గాయపడ్డ ఇద్దరు విద్యార్థులను స్కూల్ యాజమాన్యం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెంటనే తరలించి పోలీసులకు సమాచారం అందించిన ఉపాధ్యాయులు సమాచారం అందుకున్న వెంటనే పోలీసు వారు వచ్చి విద్యార్థి మహమ్మద్ సిరాజుద్దీన్ అనే విద్యార్థిని స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ సంఘటనపై ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి విచారణ చేపట్టి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నటువంటి రైతు విశిష్ట నంబర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పర్యవేక్షణ



**ఉదయగిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నటువంటి రైతు విశిష్ట నంబర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పర్యవేక్షణలో భాగంగా నెల్లూరు జిల్లా వ్యవసాయాధికారి పి.సత్యవాణి, ఏడీఏ శేషగిరి, ఏడీఏ నర్సోజిరావు ఉదయగిరి మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటి ంచారు. ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయా ధికారి వారు మాట్లాడుతూ ప్రతి రైతు తమ ఆధార్ కార్డు పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ తీసుకొని తమ పరిధిలోని రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ, ఉద్యాన సహాయకులతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వారికి రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం నుంచివచ్చే పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. అనంతరం ఉదయగిరి మండలంలో యూరియా రైతులకు అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్, ఏఈఓ వినోద్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**ఉదయగిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని దేకూరుపల్లిలో బీజేపీ మండల క్రియాశీల సభ్యుడు పెరుమళ్ళ రమణయ్య బుధవారం అంత్యక్రియలు లో పాల్గొన్న బీజేపీ నాయకులు. నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకట రంగారావు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. బీజేపీ నాయకులు ముదుమాల రమేష్‌రెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం ఉదయగిరి మండల అయ్యావారిపల్లి పంచాయతీ దేకురుపల్లి గ్రామంలో పెరుమళ్ళ రమణయ్య బీజేపీ క్రియాశీల సభ్యుడిగా పని చేసిన సందర్భంగా బీజేపీ ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకట రంగారావు, ఉదయగిరి మండల మాజీ అధ్యక్షులు గన్నేపల్లి సర్పంచ్, నెల్లూరు వెంకట స్వామి నాయుడు, ఉదయగిరి మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య, మేకపాటి మాల్యాద్రి నాయుడు, మాజీ మండల అధ్యక్షులు గట్టిబోయిన వెంకటేశ్వర్లు, దుర్గయ్య, కార్తీక్, ప్రధాన కార్యదర్శి నరసయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఆవుల రోశయ్య యాదవ్, పార్టీ నాయకులు సహకారంతో మృతి చెందిన రమణయ్య కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం చేసి పార్థివదేహానికి పార్టీ జెండా కప్పి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## ఉదయగిరిలో వాహనాలు తనిఖీలు

**ఉదయగిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని ట్యాంక్ బండ్ పై బుధవారం ఎస్సై తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. వాహనాల పత్రాలు లైసెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదన్నారు. డ్రైవర్‌కి ఇరువైపులా డీజే బాక్సులు పెట్టకూడదన్నారు. అలాగే ఆటోలో వెనుక వైపు ప్రయాణికులను కూర్చోబెట్టరాదన్నారు. మోటారు బైక్ నడిపే వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మండలసమాఖ్యకార్యాలయంలో శిక్షణాతరగతులు



**కలిగిరి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త;** కలిగిరి మండల సమాఖ్య కార్యాలయంలో బుదవారంనుండి శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. మూడురోజులపాటు జరిగే ఈశిక్షణా కార్యక్రమాలలో గ్రామస్థాయి విఓఎ లకు లోకోస్ లో ఆర్థికలావేదేవాలగురించి శిక్షణా కార్య క్రమాలు జరుగుతున్నాయని మండల సమాఖ్య ఏపి యంసుజాత తెలిపారు.అదేవిధంగా పొదుపు గ్రూపులు బలోపేతంకై విఓఏలు పాటు పడాలని, సిసిలుకూడా దీనికి సహరించాలన్నారు.ఈ కార్యక్రమంలోటిఓటి రసూల్,యల్సి సిసి లక్ష్మీనరసయ్య, మండలంలోని అందరు సిసిలు,ఎప్‌పిఓసిసిలు, అకౌంటెంట్లు, వివోఏలు పాల్గొన్నారు.

## మనుబ్రోలుపాడులో వైద్యశిబిరం



**దగదర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని మనుబ్రో లుపాడు గ్రామంలో పలువురు గ్రామ స్తులకు జ్వరాలు, కాళ్లు, చేతులు వాపులు వచ్చాయి. ఎక్కువ మందికి ఉండటంతో అది గమనించిన రిపోర్టర్స్, ఊరు పెద్దలు ఎంపీడీఓకు సమా చారం అందించారు. తురిమెళ్ళ హాస్పిటల్ డాక్టర్ ఏడుకొండలు సెలవులో ఉండగా డాక్టర్ విజయ కీర్తి ల్యాబ్ టెక్నీషియన్స్ ఏఎన్ఎంలు హాస్పిటల్ సిబ్బంది మనుబ్రోలు పాడులో గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి అవి వాతావరణం మారటం వల్ల వచ్చిన సాధారణ దగ్గు, జలుబు, జ్వరాలు అని తెలియజేశారు. వారికి మందులు అందజేసి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.

## వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం




**కోవూరు,ఫిబ్రవరి 12ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మాఘమాసంలో వచ్చే మాఘ పూర్ణిమ సందర్భంగా ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రత కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు మాట్లాడుతూ ఈ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఆచరిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా స్వామివారి వ్రత విశిష్టతను పాల్గొన్న దంపతులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు రాఘవ స్వామి, నాగరాజు స్వామి, ఆలయ పునఃనిర్మాణ దాత కాట ంరెడ్డి కృష్ణారెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## బీసీ రుణాల దరఖాస్తు గడువు 15 వ తేదీ వరకు పెంపు

**బిట్రగుంట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయాలనే ఉద్దేశ్యం తో బీసీ, ఈ బీసీ,కాపు, రెడ్డి, కమ్మ, వైశ్య, బ్రహ్మణ కు, దరఖాస్తు గడువు ఈ నెల 15 వరకు పొడిగించారాని ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. కావున ఈ సదావకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కండలేరులో 53.602 టీయంసీల నిటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),ఫిబ్రవరి12ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి 53.602 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికా రులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 795 క్యూసెక్కులు,1వ బ్రాంచి కెనాల్ నుండి 70 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 70 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 170 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1035 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## పి.యం.సూర్యఘర్‌ను వినియోగించుకోండి



**రాపూరు,ఫిబ్రవరి12ప్రభాతవార్త :** మండలంలోని విద్యుత్ వినియోగ దారులందరూ ప్రధనమంత్రి సూర్య ఘర్ పథకాన్ని వినియో గించు కోవాలని రాపూరు విద్యుత్ శాఖా ఎడి మహేష్ తెలిపారు. బుదవారం రాపూరులోని పోదుపు కార్యలయంలో ఏపియం రాధా ఆధ్యక్షతన పి.యం సూర్యఘర్‌పై పోదుపు విఓఎలకు,సీసీలకు, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి ఇళ్ళపై సౌరశక్తి ఫలకాలను బిగించుకోవడం ద్వారా కరంటు బిల్లుల నుండి ఉపశమనం పోందవచ్చన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ. 78 వేల వరకు సబ్సీడీ ఇవ్వడంతో పాటు, వాటిని బిగించేందుకు అయ్యే ఖర్చును కూడా బ్యాంకుల నుండి రుణాలుగా అందిస్తుందన్నారు. ఎస్.సి,ఎస్‌టీలకు ఈ పథకం ద్వారా పూర్తి రాయితీతో సోలార్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు వీటిపై గ్రామాలల ప్రజలకు అవగాహన కల్పించి సోలార్ ఏర్పాటుకు తోడ్పాడు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎఇ కార్తీక్,పోదుపు సిసీలు,విఓఎలు, విద్యుత్ సిబ్బంది వున్నారు.

## పెనుశిల లక్ష్మీనృసింహునికి బంగారు హారం అందజేత



**పెంచలకోన(రాపూరు),ఫిబ్రవరి12ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహస్వామి వారికి అలంకరణ నిమిత్తం బుదవారం స్వామి వారి భక్తులు 69 గ్రాముల బరువు గల రాళ్ళతో పొదిగిన బంగారు హారాన్ని బహుకరించారు. కడప జిల్లా, ప్రొద్దుటూరు వాస్తవ్యులు కీ.శే మెరువా నరసింహ మూర్తి జ్ఞాపకర్థాం వారి కుమారుడు మెరువప్రవీణ్ కుమార్,కోడలు మధురిమ, మనుమళ్ళు. మనువరాళ్ళు మన్విత్,యశ్వీలు ఈ హారాన్ని ఆలయ ప్రధానార్చకులు పెంచలయ్య స్వామి ద్వారా ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి ఆందజేశారు.

## బిసి కార్పోరేషన్ రుణాలకు గడువు 15 వరకుపోడగింపు



**రాపూరు,ఫిబ్రవరి12ప్రభాతవార్త :** మండలంలోని నిరుద్యోగులకు బిసీ కార్పోేంషన్ ద్వారా అందించే రాయితీ రుణాలకు ధరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 15వ తేది శనివారం వరకు పోడగించినట్లు రాపూరు యంపీడీఓ మారెళ్ళ భవానీ తెలిపారు.మండలానికి సంబందించి బీసీలకు 30 యూనీట్లు, బలిజలకు 5 యూనిట్లు, ఇబిసిలకు 2 యూనిట్లు, రెడ్డిలకు 3 యూనీట్లు, కమ్మకు 2 యూనిట్లు, అర్యవైశ్యులకు 1, బ్రాహ్మణులకు 1 యూనీట్ వున్నట్లు ఆమె తెలిపారు. అర్హులైన వారు ఈ రుణాలకు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## వి.ఎస్.యూ లో నూతన అంబులెన్స్ ప్రారంభం



**వెంకటాచలం, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** నెల్లూరు: కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ) విద్యా ర్థులు, అధ్యాపకులు, సిబ్బంది కోసం అత్య వసర వైద్య సేవలను మెరుగుపరిచే దిశగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల ద్వారా విశ్వవిద్యాలయానికి నూతన అంబులెన్స్‌ను అందజేసింది. ఈ అంబులెన్స్‌ను విశ్వవిద్యాలయ ప్రాంగణంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయభాస్కర రావు మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ శ్రీ ఏ. రాజశేఖరం సంయుక్తంగా ప్రారంభించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ శ్రీ ఏ. రాజశేఖరం మాట్లాడుతూ, "సమాజ సేవలో భాగంగా మేము ఎల్లప్పుడూ విద్యా సంస్థల అభివృద్ధికి సహాయపడతాము. ఈ అంబులెన్స్ విశ్వవిద్యాలయానికి ఎంతో ఉపయోగపడుతుందని మా నమ్మకం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై .విజయ, పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్, కావలి ప్రిన్సిపాల్ ఆచార్య టి.వీరారెడ్డి, డాక్టర్ సిఎస్.సాయి ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్, బ్రాంచ్ మేనేజర్ ఆర్. రామ్మోహన్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, బ్యాంక్ అధికారులు హాజరయ్యారు.

## తెలంగాణాలో జిల్లా స్థాయి చెస్ పోటీలలో చిన్నారుల ప్రతిభ




**రాపూరు,ఫిబ్రవరి12ప్రభాతవార్త :** తెలంగాణాలోని నల్గోండ జిల్లలో జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీలలో రాపూరుకు చెందిన చిన్నారులు ప్రతిభ కనపరి శారు. అండర్ 7 విభాగంలో రాపూరు కాపువీధికి చెం దిన ఏటూరు గౌతం రెడ్డి కుమార్తె ఏటూరు కార్తీక య శ్విని రెడ్డి ప్రథమ స్థానం సాధించగా, అతని కుమా రుడు ఏటూరు హిమాన్ష్ రెడ్డి అండర్ 11 బాలుర విభాగంలో ద్వితీయ స్థానం సాదించారు. రాపూరుకు చెందిన ఇద్దరు చిన్నారులు తెలంగాణాలో జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీలలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధిం చడం పట్ల మండలంలోని పలువురు వారికి అభినందనలు తెలిపారు.

## కొండబిట్రగుంట లో వైభవంగా పౌర్ణమి గరుడసేవ



**బిట్రగుంట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం అత్యంత వైభవంగా గరుడసేవ మహోత్సవం నిర్వహిం చారు. దేవస్థానం లో ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా వైఖాన ుస సాంప్రదాయం ప్రకారం టీటీడీ తరహాలో గరుడ సేవ ఉత్సవాన్ని నిర్వహిస్తుండడం తెలిసిందే అందులో బాగా మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ గరుడ సేవకు ఉభయకర్తలుగా అన్నదాన భవన నిర్మాణ దాతలైన స్వర్గీయ అమర బచ్చు కృష్ణ కుమార్ సంధ్య దంపతులు వ్యవహరించారు.ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ గరుడ సేవ ఉత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలమండలి మాజీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి,అమరా చారిటబుల్ ట్రస్ట్ సమన్వయకర్త డాక్టర్ ఆనందసాగర్, సాయి సేవకులు పాల్గొన్నారు

## కులం పేరుతో దూషించిన కేసుపై డీఎస్పీ విచారణ



**సైదాపురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పోతేగుంట గ్రామం దళిత వాడకు చెందిన కాకాని నరేష్‌ను అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కులం పేరుతో దూషించారని మంగ ళవారం నరేష్ సైదాపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేయడంతో బుధవారం ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ పోతేగుంట గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఆయన వెంట రాపూరు సీఐ సత్యనారాయణ, సైదాపురం ఎస్సై కాంతికుమార్ తదితరులు ఉన్నారు.

## శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారికి పౌర్ణమి పూజలు



**సంగం ఫిబ్రవరి 12 ప్రభావార్త:** మండల కేంద్రమైన సంగంలో వెలసియున్న శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ,రాజరాజేశ్వరదేవి జ్ఞానపీఠంలో పీఠాదిపతులు రాజరాజేశ్వరానందస్వామి మా ఘపౌర్ణమి సందర్భంగా వైభవంగా పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలు రాజరాజేశ్వరనాందస్వామి నేతృత్వంలో నిర్వహి ంచారు.స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు, పూజ లు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విద్యాలయంలో జొరబడ్డ ముసుగుదొంగ అరెస్ట్

**కావలి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరు మెగా జగనన్నకాలనీ సమీపంలో ఉన్న కస్తూర్బా బాలికావిద్యాలయంలో అర్ధరాత్రి జొరబడ్డ ముసుగుదొంగను అరెస్ట్‌చేసినట్లు కావలి రూరల్ పోలీసులు బుధవారం తెలిపారు. ఈ నెల 8వ తేది అర్ధరాత్రి ముసుగుధరించి ఓ వ్యక్తి ఈ విద్యాలయంలో జొరబడి గందరగోళం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు అతనిని అరెస్ట్‌చేశారు. అతని వివరాలు గోప్యంగా ఉంచడం చెప్పుకోదగ్గ విశేషం.

## టిడిపి సీనియర్‌నేత పూనూరు రవి పెద్దకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :** కావలిపట్టణం 9వ వార్డులో నివసిస్తున్న టిడిపి సీనియర్‌నేత పూనూరు రవికుమార్‌రెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వె ంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. రవికుమార్‌రెడ్డి చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

## రక్తదానం ఒక సామాజిక బాధ్యత జిల్లా ప్రజారవాణాధికారి మురళిబాబు



**కావలి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :** స్వచ్ఛంద రక్తదానం ఒక సామాజిక బాధ్యతఅని జిల్లా ప్రజారవాణాధికారి మురళిబాబు తెలిపారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం కావలి ఆర్టీసి డిపోగ్యారేజి ఆవరణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం నెల్లూరు, కందుకూర్లలో రక్తదాన శిబిరాలు నిర్వహించామన్నారు. కార్మికులు అధికసంఖ్యలో ముందుకువచ్చి రక్తదానం చేశారన్నారు. అయితే, కావలిలో నిర్వహించిన శిబిరంలో కార్మికులు తమ కుటుంబసభ్యులతోసహా పాల్గొని పండుగవాతావరణంలో రక్తదానం చేయడం గొప్పవిశేషమని కొనియాడారు. రక్తదానం ఒక సామాజిక బాధ్యత అని తరచు జరుగుతున్న రోడ్డుప్రమాద బాధితులకు ప్రాణదానమని తెలిపారు. కావలి డిపోలో అధికసార్లు రక్తదానం చేసిన పేరం సుబ్బారావు, కె.రవికుమార్, శ్రీనివాసులురెడ్డి, ఈ రోజు శిబిరంలో 16వసారి రక్తదానం చేసిన ఆర్టీసి ఉద్యోగి దాకారపు రవిప్రకాష్ కుమారుడు దాకారపు నచికేత్‌లను మురళిబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిబిరంలో వందమంది రక్తదానం చేశారు. డిపోమేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ ట్రాఫిక్‌మేనేజర్ మారంరెడ్డి కల్పనారెడ్డి, మెకానికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఖాజామొహిద్దీన్, ట్రాఫిక్ సూపరిండెంట్ ఎం.రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జుక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, ఉద్యోగసంఘం నాయకులు టి.రఘునాధనరెడ్డి, పి.చెంచురామయ్య, వెంకటేశ్వర్లు, విజయంబాబు, కెవి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన



**కందుకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కందుకూరు ఆటో యూనియన్, ఆటో డ్రైవర్ సోదరులకు రహదారి భద్రతలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని కందుకూరులోని ఏరియా హాస్పిటల్ వద్ద కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ప్రతి ఒక్క డ్రైవర్ సోదరులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అదే విధంగా ఆటోలో పరిమితికి మించి ప్రజలను తీసుకొని వెళ్ళవద్దని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఆటో నడుపు వారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకొని ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.

## ఎమ్మెల్యేతోనే ఆటోనగర్ అభివృద్ధి



**నెల్లూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త–వైద్యం :** ఆటో నగర్ అభివృద్ధి రూరల్ ఎమ్మెల్యే కోట ంరెడ్డి శ్రీధర్‌రెడ్డితోనే సాధ్యమైందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పటాన్ సాబీర్ ఖాన్ తెలిపారు. బుధవారం నెల్లూరు రూరల్ పరిధిలోని ఆటో నగర్ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని నూతన ఆటోనగర్ ఆటో టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆటోనగర్లో నూతన కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ ఆటో నగర్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి వల్లే ఆటోనగర్ అభివృద్ధి సాధ్యమై ందన్నారు. ఆటో నగర్లో మొత్తం 27 ట్రేడ్‌లు ఉండగా ఐక్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆటో నగర్ ఆటో టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, అధ్యక్షులుగా జి.రమేషన, ప్రధాన కార్యదర్శిగా ఎం.శ్రీకాంత్ ఎన్నుకున్నారు. ట్రెజరర్‌గా ఉమర్ ఫరూక్, జూనియర్ ట్రెజరర్‌గా హరిబాబును ఎన్నుకున్నారు. త్వరలోనే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆటో నగర్ లక్ష్మీరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శంకర్, సుధాకర్, బాబు, జిలాని, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**ఉదయగిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని ఎస్టీ కాలనీలో టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు న్యాయవాది సంధిరెడ్డి రామారావు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మెజిస్ట్రేట్ ఉదయగిరి జూనియర్‌సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆడ పిల్లకు 18 ఏళ్లు నిండకుండా పెళ్లి చేయరాదన్నారు. పెళ్లి చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.శివ, ఏఎన్ఎం నూర్జహాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుమ్ కబ్ జాఓగే అతిథి షార్ట్ ఫిలిం విడుదల



**కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** మండలంలోని గండవరం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి ని విద్యార్థులచే హిందీ లోని హాస్య కథను దృశ్య రూపకంగా మార్చి షూటింగ్ చేయడం జరిగిందని ప్రధానో పాధ్యాయులు జి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ కష్టతరమైన విషయాలను హిందీ టీచర్ డిజిటల్ రూపంలో విద్యార్థులకు అవగా హన పరచడం అభినందనీయమని అన్నారు. ఈ లఘు చిత్రం ద్వారా హిందీ భాషను నేర్చుకోవడమేగాక అతిథిని ఎలా గౌరవించాలో తెలుసుకుంటారు. అలాగే అతిథి ఆతిథ్యం ఇచ్చే వారితో ఎలా మెలగాలో సం దేశం కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లఘు చిత్రం రూపకర్త టీచర్ నాగభూషణం, నటీన టులలైన విద్యార్థులు జ్ఞానసుజన్, శరణ్య, నాయబ్ రసూల్, జోయల్, లక్ష్మి వర్షిణీని,హెచ్‌యం అభినం దించారు. అనంతరం రూపకర్త నాగభూషణం మాట్లాడుతూ తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈ లఘు చిత్రాన్ని అంతర్జాలంలో పొందుపరచడం జరుగుతుందని, అందరూ వీక్షించి భాషను అభివృద్ధి పరచు కుంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతకముందు షార్ట్ ఫిలిం పోస్టర్లు విడుదల చేశారు.ఈ కార్య క్రమంలో పస్నెం శ్రీనివాసులు, వి.బి.శ్యామ్, సురేష్, మల్లికార్జున రావు, పవన్ కుమార్, వడియార శ్రీనివాసులు, శివనాగబాబు పాల్గొన్నారు.

## చెత్త తరలించే విషయంలో నిర్లక్ష్యం వద్దు



**కోవూరు, ఫిబ్రవరి 12ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీల్లో చెత్తను తరలించే విషయంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చూపరాదని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు పంచాయతీల్లో చెత్తను సక్రమంగా తరలించలేదనే విషయంలో గ్రామస్తులు ప్రజా విజ్ఞప్తుల దినంలో ఫిర్యాదు ఇచ్చే పరిస్థితి వచ్చిందని, ఇటువంటి ఫిర్యాదులపై సంబంధిత కార్యదర్శులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీలో పారిశుధ్యానికి సంబంధించి ఒక ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని మండలంలో ఎక్కడైనా బోర్లు మరమ్మతులకు గురైతే వెంటనే వాటిని మెకానిక్ ద్వారా మరమ్మతు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా పంచాయతీల్లో ఉన్న రక్షిత నీటి పథకాలకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయించాలన్నారు. ప్రస్తుతం పంచాయతీల్లో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా చూడాలన్నారు. అదేవిధంగా 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ఖర్చు పెట్టాలని సూచించారు. ప్రస్తుతం చేపడుతున్న సర్వేలను మరింత వేగవంతం చేయాలన్నారు. పోతిరెడ్డిపాలెం పంచాయతీలో కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. 3వ శనివారం నిర్వహించే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వచ్ఛాంధ్ర యాప్‌లో చేసిన పనులను అప్‌లోడ్ చేయాలన్నారు. అనంతరం పంచాయతీల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

## ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కోవూరు, ఫిబ్రవరి 12ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీవో ఏలకు బుధవారం సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో లోకోస్ యాప్‌పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ హరి మాట్లాడుతూ ప్రతి నెల పొదుపు గ్రూపులకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు కూడా ఈ యాప్‌లో తప్పక నమోదు చేయాలన్నారు. ప్రతి పొదుపు గ్రూపుకు ఎన్ఎల్ఆర్ఎం కోడ్ ఉంటుందని, ఈ కోడ్ ఉంటేనే బ్యాంకులు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి వీవోఏ వారి వారి పరిధిలో ఉన్న పొదుపు గ్రూపులకు సంబంధించి ఆర్థిక లావాదేవీలను ఎప్పటికప్పుడు నమోదు చేసేలా దృష్టి సారించాలన్నారు. ఏపీఎం సుబ్బరాజు మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పూర్తిస్థాయిలో వీవోఏలు అవగాహన చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే వాటిని నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ శిక్షణా శిబిరంలో సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, రాము, శోభ, ఉన్నారు.

## నూతన సాంకేతిక అంశాలపై మరింత అవగాహన అవసరం



**కోవూరు, ఫిబ్రవరి 12ప్రభాతవార్త :** ప్రస్తుతం ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న కృత్రిమ మేదస్సు బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి అంశాలపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్అన్నారు.కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు హైదరాబాద్ న్యూరోక్రాఫ్ట్ సంస్థ ద్వారా గెస్ట్ లెక్చర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని నూతన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వి. గాయత్రి, రిసోర్స్ పర్సన్‌లుగా జహీర్ అహ్మద్, వెంకటసాయిలు వ్యవహరించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ ఎన్. సాయి సింధూరి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## భారీ స్థాయిలో అన్నదానం





**కోవూరు, ఫిబ్రవరి 12ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మాఘ పూర్ణిమ పర్వదినం సందర్భంగా ఈ వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు, భక్తులకు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**– దంపతులకు సన్మానం** మాఘ పూర్ణిమ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న దంపతులకు ఆలయ పునఃనిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు శ్రీకాంతాచార్యులు, రాఘవాచార్యులు, నాగరాజు స్వామి, భక్తులు ఉన్నారు.

## న్యాయవాదికి పరామర్శలు



**కోవూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన ప్రముఖ న్యాయవాది మడపర్తి రవీంద్ర తండ్రి మాజీ ప్రధానోపాధ్యాయులు మడపర్తి రామకృష్ణయ్య ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు న్యాయవాది రవీంద్రను బుధవారం కోవూరుకు చెందిన వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నేతలు వాకా సుబ్బరామిరెడ్డి, తలపల వేణు, సుమన్, న్యాయవాది చెంచురెడ్డి, తదితరులు ఉన్నారు.

## బోగోలు పంచాయతీ లో తనిఖీలు



**బిట్రగుంట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** బోగోలు గ్రామ పంచాయతీ నందు బుధవారం ఒడిఎఫ్ ప్లస్ వెరిఫికేషన్ నిమిత్తం అల్లూరు ఎమ్ పిడిఒ వెంకటేశ్వరరావు, ఈఈ(పిఆర్ అండ్ ఆర్డి)పెంచల వీరేంద్ర, ఎమ్ఆర్సి పెంచలయ్య పరిశీలించారు.అందులో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ, చెత్తనుండి సంపద తయారు చేసేకేంద్రాలను పరిశీలించారు., పంచాయతీ కార్యదర్శి జహీర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ కోత

**నెల్లూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త – వైద్యం :** నగర్ నియోజకవర్గ పరిధిలోని 33/11 కేవీ తెలుగుగంగ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ నేతాజీ నగర్ ఫీడర్ నందు రోడ్డు వైడనింగ్ పనుల కారణంగా శివాజీ నగర్, ఎస్సీసీ కాలనీ, ఎన్‌బీటీ కాలనీ, డైకస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో గురు, శుక్ర వారాల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగంవారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జాతీయ సైన్స్‌దినోత్సవ సన్నాహసమావేశము




**కావలిరూరల్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి పట్టణంలోని రవి నర్సింగ్‌హోమ్‌నందు బుధవారం కావలిపట్టణ జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో విస్తృత కార్యకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా డాక్టర్ పి.శివప్రసాద్ పాల్గొని మాట్లాడారు. జనవిజ్ఞానవేదిక ఆశయాలు చిన్నప్పటినుంచి తమకెంతో ఇష్టమని అందుకని ఈనెల 28వ తేది జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జరగబోవు సైన్సు సంబరాలలో తనవంతు సహాయంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందచేస్తున్నానని తెలియచేశారు. సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలి, సైంటిఫిక్ టెంపర్ను పెంపొందిస్తున్న జనవిజ్ఞానవేదికకు నాయొక్క సంపూర్ణ సహకారాలు ఉంటాయని తెలియచేశారు. అనంతరం జనవిజ్ఞానవేదిక కావలి పట్టణ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ జాతీయ సైన్సు సన్నాహక సమావేశంలో జాతీయసైన్సు దినోత్సవంకు సంబంధించినటువంటి భవిష్యత్తు కార్యాచరణ గురించి, సైన్సుపోటీల తేదీలఖరారు గురించి, నిధుల సమీకరణ గురించి, కార్యక్రమాల పనివిభజన గురించి తీర్మానించడం జరిగిందని తెలియచేశారు. ప్రోత్సాహక బహుమతులు అందచేస్తున్న డాక్టర్ పి.శివప్రసాద్‌కి జనవిజ్ఞానవేదిక తరపున ధన్యవాదాలు తెలియచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక కావలిపట్టణ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బెజవాడ రవికుమార్, కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, సీనియర్ నాయకులు ఆకుల రమణయ్య, ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, శ్రీకర్ల వెంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, సహాయకార్యదర్శులు సి.శారద, కె.జాన్, గాదిరెడ్డి మురళికృష్ణ, బండికోటి చలపతిరావు, గుణదల శివయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న అళహరి రామకృష్ణ



**కావలిరూరల్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :** కావలి పట్టణం కచ్చేరిమిట్ట నివాసులు, సంయుక్త సేవాసంస్థ సభ్యులైన అళహరి రామకృష్ణ మామ కీర్తిశేషులు గోదావరి బాబురావు జ్ఞాపకార్థం సంయుక్తసేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేదవిద్యార్థులకు బుధవారం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. తమయొక్క సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదానం చేసినదాత అళహరి రామృష్ణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. అయన గత 5 సంవత్సరాలనుంచి సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తున్నారని తెలియచేశారు. ఎంతోమంది పేదలకు అన్నదానం, నిత్యావసర వస్తువులు వితరణ చేయడం జరిగిందని తెలిపారు. సంయుక్త సేవాసంస్థద్వారా నిర్వహించినటువంటి స్పోకెన్ ఇంగ్లీషు తరగతులకు ఆర్థికసహాయంచేసి విద్యార్థులకు అండగా నిలిచారని తెలియచేశారు. కరోనా సమయంలో ఆయన సంస్థద్వారా చేసిన సేవలు అమోఘమని తెలిపారు. ఆయన మామ కీర్తిశేషులు గోదావరి బాబురావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కల్గించే బడ్జెట్ వామపక్షపార్టీలనేతల ధ్వజం

**కావలి, ఫిబ్రవరి08 ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు లాభాలుచేకూర్చే విధంగా ఉన్నాయని వామపక్షపార్టీలనేతలు ధ్వజమెత్తారు. కావలి సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం వామపక్షపార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, నాగరాజు, సిపిఐఎంఎల్ లక్ష్మిరెడ్డి, పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్, సిపిఎం నాయకుడు వై.కృష్ణమోహన్, జి.మధుసూధన్‌రావు, సిపిఐనేత దమ్ము దుర్గాబాబు, తదితరులు పాల్గొన్నారు. బడ్జెట్‌లో ప్రజల కొనుగోలుశక్తి పెంచే ఏ ఒక్క పథకంకూడా లేదన్నారు. ఆదాని, అంబాని వంటి బడా కార్పొరేట్ సంస్థలకు అధికలాభాలు కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధమవుతుందని విమర్శించారు. భీమా రంగంలోకూడా ప్రైవేటు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతుందన్నారు. గ్రామీణ ఉపాధిపనులకు తగ్గట్టుగా బడ్జెట్ కేటాయించలేదన్నారు. అధికధరలు అదుపుచేయడంకాని, కార్మికవేతనాలు పెంచడంకాని, రైతుపంటలకు గిట్టుబాటుధర కల్పించే బడ్జెట్ కాదన్నారు. ఇది ప్రజారైతుకార్మిక వ్యతిరేకబడ్జెట్ అని దుయ్యబట్టారు. ఈ బడ్జెట్ వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేయాలని తీర్మానించారు.

## కమ్యూనిటీ హెల్త్ డాక్టర్లతో సమావేశం



**పొదలకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** లెప్రసి ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే ఖాదరవల్లి, పొదలకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సుపెరిండెంట్ డాక్టర్ వి. ప్రసాద్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఉండే అందరి డాక్టర్లతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిస్టిక్ లెప్రసి ఎయిడ్స్ అండ్ టీబి ఆఫీసర్ డాక్టర్ ఖాదరవల్లి మాట్లాడుతూ టీబి గురించి, టీబి చికిత్స గురించి, అడల్ట్ బీసీసీ వ్యాక్సినేషన్ గురించి వివరించారు. దయేరియాకి తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి వివరించారు. తరువాత టీబి యూనిట్‌ను, డిఎంసిని పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా ల్యాబ్ టెక్నీషియలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, టీబి నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## నార్త్ రాజుపాలెంలో పొలం పిలుస్తుంది



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి. సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వరి పంటపై సూచనలు సలహాలు వివరించి తెలిపారు. పంట సాగు చేసిన ప్రతి ఒక్క రైతు కూడా తన యొక్క పేరు ఈ పంట నమోదు చేసుకోవాలని తద్వారా మాత్రమే రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్ముకోవడం వీలవుతుందని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నటువంటి రైతు విశిష్ట నెంబర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం సొంత పొలం ఉన్న ప్రతి రైతు తమ యొక్క ఆధారు, పొలం పాస్ బుక్, ఆధార్ లింక్ అయిన ఫోన్ తీసుకుని తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అప్పుడే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వ్యవసాయ పథకాలు వర్తిస్తాయని తెలియజేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారిని సిహెచ్. శ్రీలక్ష్మి, ఏఈఓపి వెంకటరావు, వి ఏఏడి శివజ్ఞాన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఈ పంట తప్పనిసరి



**విడవలూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు రైతులు పొందాలంటే ఈ పంట నమోదు చేసుకోవాలని తద్వారా పథకాలు అందడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య పేర్కొన్నారు. ఊటుకూరు, పెద్దపాలెం గ్రామ పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో రైతుల పొందే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నగదు అలాగే ప్రభుత్వం నుండి వచ్చే పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే ఈ సంఖ్యను తప్పనిసరిగా పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపాలెం ఎంపీఈఓ పి. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా సామాన్యుడు దొడ్ల మల్లిఖార్జున్



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం పెద్దసంగంలో రేవుల పోలమ్మ(60) మృ చెందింది. ఈ కుటుంబారికి ఆర్థిక సాయంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్ఫూర్తితో స్థాపించిన అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు దొడ్ల మల్లిఖార్జున్ మృతురాలు పోలమ్మ కుటుంబానికి ఆర్థిక సాయంగా మట్టి ఖర్చులకు రూ.5వేలు అందించారు. అదే విధంగా గడ్డం ఆదిలక్ష్మమ్మ ఆదివారం స్వర్గస్తులయ్యారు. ఆ రోజు అందుబాటులో లేనందువల్ల ఆ కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అదే విధంగా కుడితిపాలెం కాకర దిబ్బ కాలనీలో మణికలా వెంకయ్య ఆదివారం మరణించారు. ఆ కుటుంబానికి అండగా అమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు అప్పాని శ్రీనివాసులు, ప్రవీణ్, శేషయ్య, వెంకయ్య, రామ్‌మోహన్, సుకుమార్, చిన్ను, ఈరి ప్రవీణ్, గుమ్మడి సుకుమార్, దొడ్ల వెంకయ్య, సూరి వెంకయ్య పాల్గొన్నారు.

## ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి ని కలిసిన బీజేపీ నాయకులు



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డిని కలిసిన ఇందుకూరుపేట మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి సురేష్‌రెడ్డిని మండల బీజేపీ నాయకులతో కలిసి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మారుబోయిన శ్రీనివాసులు, వాకాటి ప్రసాద్, అత్తిపాటి శరత్, నెల్లూరు వెంకట శేషయ్య, నెట్రంబాకు శివ ప్రసాద్, బుడం శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

## సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



**ఉలవపాడు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడులోని శ్రీరాముల వారి గుడి నందు మాఘ మాసం సందర్భంగా పౌర్ణమి రోజు మండల ఆర్యవైశ్య సంఘం తరపున సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. మండల ఆర్యవైశ్య అధ్యక్షులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరిగాయి. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాపన పల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు బలస సురేష్ కుమార్, కార్యదర్శి పొన్నూరు రామాంజనేయులు, ఉప కార్యదర్శి దివ్యనందగుప్త, కోశాధికారి మేడ అర్జున్, ఉప కోశాధికారి వాగిచర్ల రాఘవేంద్ర కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ రుణాల దరఖాస్తు గడువు 15వ తేదీ వరకు పెంపు



**వింజమూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న వివిధ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికి అందజేయాలనే ఉద్దేశంతో బీసీ, ఈబీసీ, కాపు, రెడ్డి, కమ్మ, వైశ్య, బ్రాహ్మణుకు దరఖాస్తు గడువు ఈ నెల 15వరకు పెంచడమైందని ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వింజమూరు మండలంలో వివిధ కార్పొరేషన్‌ల ద్వారా 44 యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి 335 మంది దరఖాస్తు చేసుకుని ఉన్నారు. ప్రస్తుతం పెంచబడిన గడువును సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం



**వింజమూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని వింజమూరు మండల అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషణ్ బి పడాయి బి శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించబ డుతుందని సీడీపీఓ కే.పద్మజా కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ, శిశు అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు పోషణ్ బి పడాయి బిను అంగన్‌వాడీ కార్యకర్తలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణతో పాటు విద్య అందించడమే లక్ష్యమన్నారు. ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్ షకీలా, సుజాతలు ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి బిడ్డకు ప్రతి రోజు కనీసం రెండు గంటల పాటు ప్రీ స్కూల్ బోధన అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యత గల మౌలిక సదుపాయాలు ఆటపరికరాలు ఉంటాయన్నారు. కావున కార్యకర్తలు అందరూ కార్యక్రమాన్ని సమయపాలన పాటించి విజయవంతం చేయాలని తెలిపారు.

## చైల్డ్ ఆశ్రమంలో స్కూల్ బిల్డింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**అల్లూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని నార్త్ ఆములూరు గొల్లపాలెం లోని చైల్డ్ ఆశ్రమంలో బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్య ంలో చారిటబుల్ ట్రస్టి బచ్చు కృష్ణ కుమార్ సంధ్య దంపతుల దాతృత్వంతో నూతనంగా నిర్మించిన స్కూల్ బిల్డింగును బుధవారం కావలి శాసనసభ్యులు దగుబాటి వెంకట కృష్ణారెడ్డి ప్రారంభించారు ఈ సం దర్భంగా శాసనసభ్యులు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా గెలిచి ఎనిమిది నెలల కాలంలో ఇటువంటి మంచి వాతావరణంలో ఏర్పాటు చేసిన చైల్డ్ ఆశ్రమాన్ని నిర్వాహకులు శరత్ చంద్ర లాంటి వ్యక్తిని చూడటం ఆనందంగా ఉందని 31 సంవత్సరాలు పాటు పిల్లలకు తండ్రి వలె సేవలు చేయటం మామూలు విషయం కాదని శరత్ చంద్ర ను అభినందించి సత్కరించారు ఆశ్రమంలోని పిల్లలు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వ దించారు.బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించాడు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బీద గిరిధర్ పలగాటి శ్రీనివాసులు రెడ్డి ఊటు శ్రీకాంత్ రెడ్డి ఏలూరు సుధాకర్ రెడ్డి రేబాల శంకర్ రెడ్డి మేడ కృష్ణారెడ్డి మేడ శ్రీనివాసులు రెడ్డి బండి శ్రీనివాసు రెడ్డి తోట శ్రీహరి రుద్రయ్య అంబటి రాజేంద్ర కావలి జగన్ మోహన్ రావు చెంతటి రాజశేఖర్ బాబు ఆశ్రమంలోని సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎంఈఓ లకు సన్మానం



**బిట్రగుంట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మండల విద్యా వనరుల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డు పొందిన ఎం.జయమ్మ ,అదే విధంగా మండల విద్యాశాఖ అధికారి నరసింహరావును మండల ఉపాధ్యాయబృందం బుధవారంఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా జరిగిన ఎమా వేశము నందు మండల విద్యాశాఖ అధికారి ఎం. జయమ్మ మాట్లాడుతూ అవార్డు అనేది అలంకారం కాదని మన వృత్తి పట్ల అంకిత భావం కలిగి అందరికి కలుపుకుంటూ ముందుకు పోవడం వలన మండలానికి కీ గుర్తింపు వచ్చింది అని తెలియచేసినారు. పి పి నరసింహారావు మాట్లాడుతూ బోగోలు మండలం అంటే బెస్ట్ అనే దృక్పథాన్ని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురాగాలమని తెలియచేసినారు. వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఇరు వ్వురిని ఘనంగా సన్మానించారు..

## క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించండి



**చేజర్ల ఫిబ్రవరి 12 ప్రభావార్త** క్షయవ్యాధి గ్రస్తులను ఎప్పటికప్పుడు గుర్తిస్తు వారికి వెంటనే చికిత్స అందించే విధంగా చూడాలని జిల్లా అడిషనల్ వైద్యాధికారి డాక్టర్ ఖాదరవల్లి సూచించారు. చేజర్ల మండలంలోని చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం జిల్లా అడిషనల్ వైద్యాధికారి ఆకస్మికంగా పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులు ఆయన పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులు ఆయన పరిశీ లించారు. అలాగే ల్యాబ్ రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించాలని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.క్షయ వ్యాధిగ్రస్తులను ఎప్పటికప్పుడు గుర్తించి పరీక్షలు నిర్వహించి చికిత్స అందించే విధంగా చూడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో చిత్తలూరు వైద్యాధికారి డాక్టర్ నవీన్‌కుమార్‌రెడ్డి, డిస్టిక్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ విజయ్ సిబ్బంది పాల్గొన్నారు.

